క్లుప్తంగా

ఎల్‌ఓసీ అందజేత



మహాముత్తారం: మండలంలోని బోర్లగూడెంకు చెందిన వావిళ్ల స్వప్నకు చేతికి సంబంధించిన చికిత్స కోసం మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబ ును కోరగా వైద్య పరీక్షల కోసం ఎమ్మెల్యే సీఎంఆర్‌ఎఫ్ నిధుల ద్వారా రూ. 3 లక్షల ఎల్‌ఓసీని మంజూరు చేయించారు. శుక్రవారం ఆస్పత్రి సహాయకులు నాగరాజు బాధితు రాలికి అందజేశారు.

విద్యుత్ తీగ తగిలి దుక్కిటెద్దు మృతి



పలిమెల : మండలంలోని పంకెన గ్రామానికి చెందిన ఎస్‌కె సాజిత్‌కు చెందిన దుక్కిటెద్దు విద్యుత్ తీగకు తగిలి మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం వంట చెరుకు కోసం అడవికి ఎడ్లబండి కట్టుకొని వెళ్ల గా అడవి జంతువుల కోసం అమర్చిన విద్యుత్ తీగను గమనించకుండా వెళ్తుండటంతో ఎద్దుకు విద్యుత్ తాకి అక్కడికక్కడే మృతి చెం దిందని తెలిపారు. విద్యుత్ తీగను అమర్చిన వారి గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని కోరారు.

ఆటో ఢీకొని యువతికి గాయాలు

కాటారం: రోడ్డు దాటుతుండగా ఆటో ఢీ కొన డంతో డొంగిరి లక్ష్మి అనే యువతి తీవ్ర గాయా లైన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకొంది. లక్ష్మి శ్రీపాదకాల నీలోని తన సోదరి ఇంటికి వెళ్లి ఇంటికి వస్తోం ది. మంథని వైపు గల ప్రధాన రహదారి క్రాస్‌చేస్తుండగా గోపాలపూర్ వైపుగా వెళ్తున్న ఆటో వచ్చి బలంగా ఢీ కొట్టింది. దీంతో ఒక్క సారిగా ఆమె కిందపడిపోవడంతో కాలుకు, తలకు గాయమైంది. స్థానికులు చికిత్స ని మిత్తం హుటాహుటిన మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛభారత్

ఎస్ఎస్‌తాడ్వాయి: స్థానిక పోలీస్ స్టేషన్ ఆవర ణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. సివిల్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పోలీస్‌స్టేషన్ ఆవరణలోని పిచ్చిమొక్కలను, చెత్తచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. స్టేషన్ పరిశుభ్రతగా కన్పించేందుకు పోలీసులు స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

వాజేడు: మండల పరిధిలోని కోయవీరాపురం లో శుక్రవారం ఎస్సై రేఖ అశోక్, సివిల్, సీఆర్ పీఎఫ్ పోలీసులతో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా ఎస్సై గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామస్తు లు కలిసి కట్టుగా పనులను చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. కొత్తవారికి ఆశ్రయం ఇవ్వవ ద్దని, అనుమానితులు తారస పడితే సమాచా రం ఇవ్వాలని సూచించారు. ఏ సమస్య ఉన్నా పోలీసులకు నేరుగా చెప్పుకోవచ్చని చెప్పారు.

పరామర్శ

ఎస్ఎస్‌తాడ్వాయి : ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడి హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆ స్పత్రిలో చికిత్స పొందుతున్న ఏటూరునా గారం ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్యను, బీఆ ర్ఎస్ యువజన నియోజకవర్గ ఉపాధ్యక్షుడు, సలేందర్, తాడ్వాయి ఉపసర్పంచ్ ఆలేటి. ఇం ద్రసేనారెడ్డి శుక్రవారం పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ఎన్‌హెచ్‌ఆర్‌సీ జిల్లా అధికార ప్రతినిధిగా రమేష్

ఏటూరునాగారం: మండల కేంద్రానికి చెందిన పర్వతాల రమేష్ జాతీయ మానవహక్కుల సంఘం (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) ము లుగు జిల్లా అధికార ప్రతినిధిగా నియమించినట్లు ఆ సం ఘం రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ల భద్ర య్య శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. తనపై ఉన్న నమ్మకంతో ఎన్నికకు సహకరించిన భద్ర య్యకు, రాష్ట్ర నాయకులు పోలోజు రామ్మూర్తి, జిల్లా అధ్యక్షుడు ఫాల్తియా రాజశేఖర్‌లకు రమే ష్ కృతజ్ఞతలు తెలిపారు.

గాలికి విరిగిన ఇన్సులేటర్

వాజేడు: మండల పరిధిలోని కొంగాల వాగు సమీపంలో ఇన్సులేటర్ విరిగి పోయింది. దీం తో మూడు గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. శుక్రవారం మధ్యా హ్నం మండలంలో మబ్బులతో గాలి వచ్చిం ది. ఆ సమయంలో కొంగాల వాగు సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభం వద్ద ఇన్సులేటర్ విరిగిం ది. మరికొన్ని చోట్ల లైన్‌పై చెట్లు పడటంతో విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. చెట్లను తొలగించి ఇన్సులేటర్‌ను ఏర్పాటు చేసిన విద్యుత్ సిబ్బంది మూడు గంటల తరువాత సరఫరాను కల్పించారు.

చిరుధాన్యాల ఆహారం తీసుకోవాలి



చిట్యాల : పిల్లలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సూపర్‌వైజర్ జయప్రద

చిట్యాల: మహిళలు, కిశోర బాలబాలికలు ప్రతి రోజు చిరుధాన్యాల ఆహారం తీసుకోవాలని అంగన్ వాడీ సూపర్‌వైజర్ జయప్రద కోరారు. శుక్రవారం మండలంలోని జడల్‌పేట్ శివారు భీమ్మనగర్ అం గన్‌వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం అంగన్‌వాడి టీచర్ పి.సుజాత ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి సూపర్‌వైజర్ జయ ప్రద హాజరై మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని బాలింతలు, గర్భిణీలు తప్పకుండా తీసుకోవాలని కోరారు.అనంతరం పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మనోహర్, ఉపాధ్యాయు రాలు మంజుల, ఉప సర్పంచ్ శ్రీనివాస్, అంగన్ వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: చిరుధాన్యాల వంటకాలను ఆహారంలో భాగం చేసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అరుణ అన్నారు. పోషణ్ పక్షోత్సవం లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోఅంగన్ వాడీ టీచర్లు, సూపర్‌వైజర్‌లు, స్కూల్ టీచర్లు, విద్యార్థులు, జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ గర్భిణీలు, కిషోర్ బాలికలు, బాలింతలు చిన్నపిల్ లలకు పోషకాహారం లోపం లేకుండా, రక్తహీనతకు గురికాకుండా, బరువు తక్కువ పిల్లలు పుట్టకుండా ఉండడం కొరకు ప్రజల్లోఅవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సీతా, అరుణ, రజిత,సునీత, రాజేశ్వరీ, అంగన్వాడి టీచర్లు, విద్యార్థులు, స్కూల్ టీచర్లు వాణి, పిల్లల తల్లులు,మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా పోషణ పక్వాడ్

టేకుమట్ల: మండలంలోని వెలిశాలలో సర్పంచ్ చిం తలపెల్లి విజయస్వామిరావు ఆధ్వర్యంలో శుక్ర వారం వెలిశాల సెక్టార్‌లోని అంగన్‌వాడీల ఆధ్వ ర్యంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి, పోషకాహారంపై అవగాహన కల్పించారు. అనం తరం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరోజ మాట్లాడుతూ చిరుదాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం మన సొంత మని అన్నారు. మహిళలు, కిశోర బాలికలకు రక్త హీనత రాకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. చిరుధాన్యాలతో రక్తహీనతను అరిక ట్టవచ్చన్నారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారాన్ని అందిస్తార న్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయా లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మల్హర్: మండలంలోని తాడిచర్ల గ్రామ పంచాయ తీలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. పోష కాహారంపై గర్భిణులు, బాలింతలు, తల్లులకు, చిన్నారులకు సూపర్‌వైజర్ సరస్వతి అవగాహన కల్పించారు. పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సత్తయ్య, వార్డు సభ్యుడు బండి స్వామి, అంగన్ వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



భూపాపల్లి రూరల్: జయశంకర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు



వెలిశాలలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు



మల్హర్: పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న సరస్వతి

వ్యవసాయ అభివృద్ధి సంక్షేమానికి కృషి



రైతులకు మందులు పంపిణీ చేస్తున్న చైర్మన్ మమత

మహాముత్తారం: వ్యవసాయ అభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పెండ్యాల మమత అన్నారు. శుక్ర వారం మండలంలోని కనుకునూర్‌లో మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో అధికారులు ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరాన్ని చైర్మన్ ప్రారం భించిన అనంతరం ఆయన పశువులకు కావల్సిన పలు రకాల మందులను రైతులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్టంలో పశు సంపద పెంచడానికి మార్కెట్ కమిటీల ద్వారా పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా పశువులకు సీజన్‌ల వారీగా వచ్చే వ్యాధులు పశువులకు సోకకుండా రైతులు తగు జాగ్రత్తలు పాటిస్తూ పశువైద్య సిబ్బం ది సూచనలు తీసుకోవాలని సూచించారు. అనం తరం మండలానికి వచ్చిన మార్కెట్ కమిటీ చైర్మన్ దంపతులను సింగిల్ విండోచైర్మన్ సోమశాంత కుమార్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాదారపు స్వామి, సర్పంచ్ లక్ష్మి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇనుగొండ రాజిరెడ్డి, ముదురుకోల రవి, పశువైద్యాధికారులు వెంకటేష్, బీఆర్ఎస్ నాయకు లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సేవలు చిరస్మరణీయం



లాల్‌మహమ్మద్ దంపతులను సన్మానిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓలు

కాటారం: ప్రభుత్వ శాఖల్లో పనిచేసిన ఉద్యోగులు, సిబ్బంది విధి నిర్వహణలో భాగంగా ప్రజలకు అందిం చిన సేవలు వారు పదవీ విర మణ పొందినప్పటికీ ప్రజల్లో చిరస్మరణీయంగా నిలిచిపో తాయని ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మహాముత్తారం జెడ్పీటీసీ లింగమల్ల శారద అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వర్తించిన లాల్‌మ హమ్మద్ పదవీ విరమణ కార్యక్రమం నిర్వహిం చారు. లాల్‌మహమ్మద్ దంపతులను ప్రజాప్రతిని ధులు, అధికారులు శాలువాతో సత్కరించి /జ్ఞాపి కను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని ఉద్యోగానికి మాత్రమే విరమణ ఉంటుంది కానీ సమాజ సేవలో నిత్యం కొనసాగాలని సూచిం చారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి, ఎంపీడీఓలు శంకర్‌నాయక్, పెద్ది ఆంజనేయులు, ఎంపీటీసీ జాడి మహేశ్వరీ, ఎం పీఓ ఉపేంద్రయ్య, ఏపీఓ వెంకన్న, ఉద్యోగుల సం ఘం నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రుల చేతుల మీదుగా అవార్డుల స్వీకరణ



మంత్రుల చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న సర్పంచ్ సత్యనారాయణ,జీపీ కార్యదర్శి కృష్ణారావు

పలిమెల : జాతీయ పంచాయతీ అవార్డు 2021–22 సంవత్సరానికి రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక భద్రత విభాగంలో ముకునూర్ గ్రామ పంచాయతీ మూడవ స్థానంలో నిలిచింది. శుక్రవారం హైద రాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రులు కేటీ ఆర్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, మల్లారెడ్డి చేతుల మీదుగా సర్పంచ్ ఆలం సత్యనారాయణ, పం చాయతీ కార్యదర్శి వినయ్ కృష్ణారావులు అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఈ అవార్డు రావడానికి సహకరించిన కలెక్టర్ భవేశ్ మిశ్రా, అదనపు కలెక్టర్ దివాకర, జిల్లా పం చాయతీ అధికారి ఆశలత, డీఎల్‌పీఓ సుధీర్‌కుమా ర్, ఎంపీడీఓ ప్రకాశ్‌రెడ్డి, మండల స్థాయి అధికారు లు, గ్రామ పంచాయతీ పాలక వర్గానికి ప్రత్యేక కృ తజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణి, తదితరులు పాల్గొన్నారు.

సమైక్య సంఘాల భవన నిర్మాణానికి నిధులు



మహిళా సంఘ భవన ప్రొసీడింగ్ కాపీని అందజేస్తున్న ఎంపీపీ మల్లారెడ్డి

టేకుమట్ల: మండలంలోని రాఘవరెడ్డిపేట, రాఘ వాపూర్, రామకిష్టాపూర్(వి) గ్రామాల్లోని స్వయం సహాయక సంఘాల గ్రామ సమైక్య సంఘాల భవన నిర్మాణానికి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమ ణారెడ్డి నిధులు కేటాయించినట్లు ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో భవన సముదాయాల ప్రొ సీడింగ్‌లను ఐక్య సంఘాలకు అందించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ మండలంలోని మూడు గ్రామాలకు ఒక్కో గ్రామైక్య సంఘానికి రూ.20 లక్షల చొప్పున పక్కా భవన నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు స్వశక్తితో ఎదగాలనే లక్ష్యంతో కొనసాగుతున్న మహిళా సంఘాలు ఎం తో మందికి ఆదర్శమన్నారు. భవిష్యత్తులో మరింత ఆర్థికాభివృద్ధి సాధించి ఇండస్ట్రీలను ఏర్పాటు చేసే స్థాయికి చేరుకోవాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో నూతన గ్రంథాలయ నిర్మాణానికి రూ.17లక్షల నిధుల ప్రొసీడింగ్ కాపీని సర్పంచ్, ఎంపీటీసీ పాలాల సరోత్తంరెడ్డి, ఆది సునతరఘు లకు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీ టీసీలు చదువు మధుర మహేందర్‌రెడ్డి, నందికొం డ శోభామహిపాల్‌రెడ్డి, అడగాని లతరామారావు, ఏపీఎం రమేష్, సీసీ రాజేందర్, శ్రీనివాస్, మం జుల, వీవోఏలు సుమతి, రజిత, విజయ, తదితరు లు పాల్గొన్నారు.

సీహెచ్‌సీలో పండ్ల పంపిణీ



పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

మహదేవపూర్: మొట్టమొదటి మహిళా డాక్టర్ ఆనందిభాయి జోషి జయంతి సందర్భంగా స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో జయంతి వేడుకలను సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆనందిభాయి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి చెన్నూరు రమేష్, ఆస్పత్రి సూపరింటెండెంట్ చం ద్రశేఖర్, కాంటింజెన్సీ వర్కర్స్ యూనియన్ అధ్య క్షుడు మానేటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ మక్బూల్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



రవికి ఆర్థికసాయం చేస్తున్న నారాయణరెడ్డి

మల్హర్: మండలంలోని తాడిచర్లకు చెందిన రవి తల్లి ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుటుం బ సభ్యులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి శుక్రవారం పరామర్శించారు. కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం రవికి ఆర్థికసాయం అందజేశారు. పరామర్శించిన వారిలో యాదవ సంఘం మండల అధ్యక్షుడు బొం తల రాజు, కాటారం మాజీ జెడ్పీటీసీ దుర్గం మల య్య, మల్లేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కళలకు ఆదరణ అభినందనీయం

● గండ్ర సత్యనారాయణరావు



మాట్లాడుతున్న గండ్ర సత్యనారాయణరావు

టేకుమట్ల(రేగొండ): నేటి ఆధునిక యుగంలో అం తరించిపోతున్న గ్రామీణ కళలను నాటకాల పేరు తో ప్రజలకు అందించడం అభినందనీయమని టీపీసీసీ సభ్యుడు, భూపాలపల్లి నియోజకవర్గ కాం గ్రెస్ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం రాత్రి మండలంలోని వెంకటేశ్వర్లప ల్లిలో వెంకటేశ్వర నాట్యమండలి ఆధ్వర్యంలో బాల నాగమ్మ నాటిక ప్రదర్శన చేశారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సాం కేతిక పరిజ్ఞానం పెరిగిన ఈ ఆధునిక రోజుల్లో ఇలాంటి నాటిక ప్రదర్శనలు చేయడం అభినంద నీయం అన్నారు. అనంతరం గండ్ర సత్యనారాయ ణరావుకు నాట్యమండలి నిర్వాహకులు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, కుమారస్వామి, శ్రీనివాస్, బోయిని కుమారస్వామి, భాస్కర్, కిర ణ్, సూరం వీరేందర్, పత్తి తిరుపతి, జోరు సుద ర్శన్, మేకల భిక్షపతి, కూతురు దేవేందర్, పాను గోటి వీరబ్రహ్మం, మహిపాల్ పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

మొగుళ్లపల్లి : ఏప్రిల్ 3 నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎంఈఓ ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంఆర్‌సీ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో రెండు సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొగుళ్లపల్లి సెంటర్‌లో 115 మంది విద్యార్థులు, మొట్లపల్లి సెంటర్‌లో 146 మంది విద్యార్థులు హాజరు కానున్నారన్నారు. పరీక్ష సమయం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12:30 గం టలకు వరకు నిర్వహించబడునన్నారు. విద్యార్థు లు ఒక గంట ముందుగానే సంబంధిత సెంటర్ కి చేరుకోవాలన్నారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరిక రాలు, క్యాలిక్యులేటర్స్, సెల్‌ఫోన్స్ తీసుకురాకూడ దని, తల్లిదండ్రులు విద్యార్థులను ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా సజావుగా పరీక్ష రాసేటట్టు చూసు కోవాలని ఎంఈఓ పేర్కొన్నారు. ప్రశ్నపత్రాల సీల్ తెరిచే గదుల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 144 సెక్షన్ సంబంధిత రెండు సెంటర్ల పరిధిలో అమలులో ఉంటుందని వారు తెలిపారు.

చిట్యాల తహసీల్దార్‌గా సుమన్



బాధ్యతలు చేపట్టిన సుమన్

చిట్యాల : స్థానిక తహ సీల్దార్‌గా పి.సుమన్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. మొగుళ్లప ల్లిలో పని చేసిన సుమన్ బదిలీపై ఇక్క డికి వచ్చారు. ఇక్కడ పని చేసిన సమ్మయ్య మొగుళ్ళపల్లి మండ లానికి బదిలీ అయ్యారు. రెండు నెలలు కాకముందే బదిలీ కావడం మండలంలో చర్చనీయాంశంగా మారింది.

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై రాజ్‌కుమార్

మహదేవపూర్: సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దని ఎస్సై రాజ్‌కుమార్ అన్నారు. స్థానిక జెడ్పీహెచ్ ఎస్‌లో విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరూ కూడా సైబర్ నేరాలకు గురికావద్దని అన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్‌లు చేసి బ్యాంక్ నుంచి మాట్లాడుతున్నామని, సెల్ ఫోన్‌కు వచ్చిన ఓటీపీలో చెప్పాలని అడిగితే నిరాక రించాలని సూచించారు. ఏ బ్యాంకు నుంచి అధికారులు ఫోన్‌లు చేయరని ఇది గుర్తించు కోవాలని కోరారు. ఒకవేళ సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి సైబర్ ఫిర్యాదును నమోదు చేసుకోవాలని సూచిం చారు. కార్యక్రమంలో జెడ్పీఎస్ఎస్ ప్రధానోపాధ్యా యులు సతీష్, హెడ్‌కానిస్టేబుల్ శ్రీను, ఉపేందర్, కానిస్టేబుల్ కిషన్ పాల్గొన్నారు.

జిల్లా కమిటీలో ఇద్దరికి చోటు



కట్కూరి మొగిలి



గుర్రం రామ్‌చందర్

చిట్యాల: ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియే షన్ జిల్లా కమిటీలో మండలం నుంచి ఇద్దరు జర్న లిస్టులకు చోటు కల్పించింది. జిల్లా ఉపాధ్యక్షులుగా కట్కూరి మొగిలి, సహాయ కార్యదర్శిగా గుర్రం రామ్‌చందర్ (చందు)లను ఏకగ్రీవంగా నియమిం చినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్, రాష్ట్ర ఉపా ధ్యక్షులు సమ్మయ్య లు శుక్రవారం తెలిపారు.

రక్తదాన శిబిరం



వెంకటాపురం(కె): మండల కేంద్రంలో శుక్రవారం చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని స్థానిక సర్పంచ్ చిడెం యామిలి ప్రారంభించారు. ఈ సం దర్భంగా 20 మంది యువతీ, యువకులు ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమం లో చేయుత సేవా సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్, సాయి తేజ, శెట్టి సునీల్, చిడెం ముత్తయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యుల సహకారంతో అభివృద్ధి

● పీఏసీఎస్ చైర్మన్ శాంతకుమార్

మహాముత్తారం : సంఘం అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలని సభ్యుల సహకారంతో అభివృద్ధి చేస్తానని పీఏసీఎస్ చైర్మన్ సోమశాంతకుమార్ అన్నారు. స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో శుక్రవారం చైర్మన్ సోమశాంత కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. సమావేశంలో గోల్డ్‌లోన్ కొరకు కొంత డబ్బులను వెచ్చించడంతో పాటు గోల్డ్‌లోన్ అప్రైజర్ కొనసాగడానికి మరో రెండేళ్ల పాతవారికే అవ కాశం ఇవ్వాలని సమావేశంలో తీర్మాణం చేశారు.అదే విధంగా ధాన్యం కొను గోలు కేంద్రాలను పాతవి కాకుండా మరో రెండు కొత్తవి ఏర్పాటు చేయడా నికి ప్రతిపాదించారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెం దిన సింగిల్‌విండో డైరెక్టర్లు, సీఈఓ మార్క శ్రీధర్, పీఏసీఎస్ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.